

పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగులతో డీఎం హరి

ఉద్యోగ విరమణ తప్పనిసరి

● కూకట్‌పల్లి డీఎం హరి

ఫతేనగర్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అని కూకట్‌పల్లి ఆర్టీసీ డీఎం హరి అన్నారు. పదవీ విరమణ పొందుతున్న ఆఫీస్ సూపరింటెండెంట్ రమేష్, మెకానిక్ నర్సింగ్‌రావు దంపతులను డిపో అసిస్టెంట్ డీఎం శ్రీలతతో కలిసి శుక్రవారం శాలువాతో సత్కరించారు. అనంతరం వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో ప్రశాంతంగా గడపాలని డీఎం ఆకాంక్షించారు. కార్యక్రమంలో డిపో యూనియన్ నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



హరికృష్ణ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకురాలు సుహాసిని

మాజీ ఎంపీ హరికృష్ణకు నివాళి

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): సినీనటుడు, మాజీ రాజ్యసభ సభ్యులు నందమూరి హరికృష్ణ వర్ధంతి కార్యక్రమాన్ని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి టీటీడీపీ మాజీ ఉపాధ్యక్షురాలు నందమూరి సుహాసిని పూలమాల వేసి నివాళులర్పించారు. సినిమా రంగానికి, రాజకీయంగా ప్రజలకు మేలు జరిగేలా చివరి వరకు తనవంతు కృషి చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హరి సురేష్‌బాబు, వేముల వెంకటేశ్వరరావు, సుబ్బారావు, టీవీ రావు, శ్రీనివాస్‌చౌదరి, శివ తదితరులు పాల్గొన్నారు.

బొజ్జ గణపతికి ప్రత్యేక పూజలు

పలుచోట్ల అన్నదానం

ఓల్డుబోయినపల్లి, కేపీహెచ్‌బీ కాలనీ, కూకట్‌పల్లి, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కూకట్‌పల్లి నియోజకవర్గ వ్యాప్తంగా శుక్రవారం బొజ్జ గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు ప్రాంతాల్లోని వినాయక మండపాల వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కూకట్‌పల్లిలోని వెంకటేశ్వరనగర్‌లో నవభారత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. ఓల్డుబోయినపల్లి డివిజన్ అంజయ్యనగర్‌లో అంజయ్యనగర్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పంచముఖ వినాయక విగ్రహం భక్తులను ఆకట్టుకుంటోంది. ఈ విగ్రహాన్ని అంజయ్యనగర్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఫిరోజ్‌ఖాన్ నేతృత్వంలో ఏర్పాటు చేశారు. తాను 2002 నుంచి వినాయక మండపాన్ని ఏర్పాటు చేస్తున్నానని, ఐదేళ్లుగా ఆంజనేయ విగ్రహం పక్కన మండపాన్ని ఏర్పాటు చేస్తున్నానని ఆయన చెప్పారు. గౌతమీనగర్‌లో వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, ఓల్డుబోయినపల్లిలోని ఆర్కే యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. హస్మత్ పోచమ్మ టెంపుల్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మరాఠా వీరుడు ఛత్రపతి శివాజీ ధీరత్వాన్ని గుర్తు చేసేలా ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం పక్కన శివాజీ విగ్రహం ఆకట్టుకుంటుంది. అల్లాపూర్ డివిజన్ వివేకానందనగర్ వార్డు కార్యాలయంలో జీహెచ్‌ఎంసీ, ఎంటమాలజీ సిబ్బంది పాల్గొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు మండపాలను సందర్శించి వినాయకుడిని దర్శించుకున్నారు.



కూకట్‌పల్లి: నవభారత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేశునికి కుంకుమార్చన చేసిన మహిళలు



ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో బొజ్జ గణపయ్య పూజలో పాల్గొన్న టీడీపీ రాష్ట్ర నాయకుడు కిషోర్‌బాబు



మహా గణేశ.. నిర్భిన్న విఘ్నయంత్ర ప్రహర్షితా

కూకట్‌పల్లి బాలాజీనగర్‌లో ఏర్పాటు చేసిన గణనాథుడి ఎదుట శుక్రవారం లలిత పారాయణం చేస్తున్న మహిళలు



కేపీహెచ్‌బీ మూడో ఫేజ్‌లోని వరసిద్ధి వినాయక ఆలయంలో ఏర్పాటు చేసిన గణనాథుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే కృష్ణారావు



లక్ష్మీగణపతి ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణనాథుడి సేవలో కార్పొరేటర్ నర్సింహయాదవ్



గౌతమీనగర్: వినాయక యూత్ అసోసియేషన్ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ సతీష్‌గౌడ్



హస్మత్‌పేటలో వినాయకుడి పక్కనే శివాజీ విగ్రహం



వివేకానందనగర్ వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణపతి వద్ద జీహెచ్‌ఎంసీ సిబ్బంది పూజలు



భక్తులను ఆకట్టుకుంటున్న అంజయ్యనగర్‌లోని పంచముఖ వినాయక విగ్రహం

కాలనీ అభివృద్ధికి కృషి: కార్పొరేటర్

● నర్సింహను కలిసిన గీతానగర్ కమిటీ

బాలానగర్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): గీతానగర్ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి తెలిపారు. బాలానగర్ డివిజన్ గీతానగర్‌కు చెందిన నూతన కమిటీ సభ్యులు శుక్రవారం కార్పొరేటర్ రవీందర్‌రెడ్డిని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. వారికి కార్పొరేటర్ శుభాకాంక్షలు తెలిపారు. కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. కార్పొరేటర్‌ను కలిసిన వారిలో నూతన కమిటీ అధ్యక్షుడు ఉపేందర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కాళిదాస్, కోశాధికారి కిషోర్‌కుమార్ ఉన్నారు.

చెట్ల కొమ్మల తొలగింపు..

వినాయక నిమజ్జన వేడుకలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. కార్పొరేటర్ ఆదేశాల మేరకు డీఆర్ఎఫ్ సిబ్బంది శుక్రవారం చెట్ల కొమ్మలను తొలగించారు. గణనాథుల నిమజ్జనాలకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు చెట్ల కొమ్మలను తొలగింపజేసినట్టు ఆయన తెలిపారు. భక్తులు, వినాయక మండప నిర్వాహకులు పోలీసుల సూచనలు పాటించాలని రవీందర్‌రెడ్డి సూచించారు.



కార్పొరేటర్ రవీందర్‌రెడ్డితో గీతానగర్ నూతన కమిటీ సభ్యులు

జేఎన్‌టీయూ మెట్రోస్టేషన్ కింద దుర్గంధం

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూ మెట్రో స్టేషన్ కింద దుర్గంధం వెదజల్లుతోంది. స్టేషన్‌లోని టాయిలెట్స్ నుంచి వచ్చే మురుగు నీరు యూజీడీకి వెళ్లకుండా రోడ్డుపై పారుతుంది. దీంతో అటు వైపుగా వెళ్లే వాహనదారులు, స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. దీనిపై హెచ్‌ఎంఆర్ఎల్, జీహెచ్‌ఎంసీ ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. వారం రోజులుగా మురుగుతో ఇబ్బందులు పడుతున్నా స్టేషన్ నిర్వాహకులు పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. దీంతో కేపీహెచ్‌బీ నుంచి మియాపూర్‌వైపు వెళ్తున్న వాహనదారులతో పాటు సర్దార్‌పటేల్‌నగర్‌వైపు మెట్రోలో రాకపోకలు సాగించే ప్రయాణికులు ముక్కు మూసుకొని వెళ్లాల్సి వస్తోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.



మెట్రో స్టేషన్ కింద మురుగు, చెత్తాచెదారం

ఐడీఎల్ ట్యాంక్‌లో వినాయక నిమజ్జనాలు



ఐడీఎల్ ట్యాంక్ వద్ద ఉద్యోగులకు సూచనలు చేస్తున్న జడ్సీ అపూర్వ్ చౌహాన్



క్రేన్ సాయంతో ఐడీఎల్ ట్యాంక్‌లో వినాయక నిమజ్జనాలు

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ఐడీఎల్ ట్యాంక్ (రంగధాముని చెరువు)లో నిమజ్జన ప్రక్రియ ప్రారంభమైంది. తొలి రెండు రోజులు చిన్న చిన్న విగ్రహాలు రాగా.. మూడో రోజు అపార్ట్‌మెంట్లు, కాలనీలు, బస్తీల్లోని విగ్రహాలు నిమజ్జనానికి వచ్చాయి. క్రేన్‌ల సాయంతో సిబ్బంది వినాయకులను నిమజ్జనం చేస్తున్నారు. ఐడీఎల్ ట్యాంకులో జరిగే నిమజ్జన కార్యక్రమాన్ని కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహాన్ పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు, సలహాలు చేశారు. పోలీసుల సహకారం తీసుకుని వినాయకుల నిమజ్జనాలు పూర్తి చేయాలని సూచించారు.


క్రీడా దినోత్సవంలో కొండా విజయ్‌కుమార్, క్రీడాకారులు

ఘనంగా క్రీడా దినోత్సవం

చందానగర్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): జాతీయ క్రీడా దినోత్సవాన్ని చందానగర్ పీజేఆర్ స్టేడియంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర హాకీ అసోసియేషన్ అధ్యక్షుడు, హోప్ ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ కొండా విజయ్‌కుమార్ మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం స్టేడియంలోని కోచ్‌లను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడల్లో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో కోచ్‌లు డగ్లస్, రవీందర్, వెంకటేష్, నవీన్, మహేష్, సురేష్ శ్వేత తదితరులు పాల్గొన్నారు.

సరస్వతి విద్యామందిర్ పాఠశాలలో..

సరస్వతి విద్యామందిర్ ఉన్నత పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని క్రీడాకారుడు రఘునందన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కోచ్‌లను సన్మానించారు. కోచ్‌లు వెంకటేష్‌గౌడ్, లక్ష్మణ్, అశోక్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డ్రైనేజీ పైపులైన్ పనులను ప్రారంభించాలి

హైదర్‌నగర్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్‌లో కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు శుక్రవారం పర్యటించారు. హెచ్‌ఎంటీ శాతవాహన కాలనీ జలవాయు విహార్, ఆదిత్యనగర్, నిజాంపేట్ మెయిన్‌రోడ్, హైదర్‌నగర్ కాలనీల్లో పెండింగ్‌లో ఉన్న పైపులైన్ పనులను వాటర్‌వర్క్స్ అధికారులతో కలిసి పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ పైపులైన్ పనులను వెంటనే ప్రారంభించాలని అధికారులకు సూచించారు. వాటర్‌వర్క్స్ జీఎం హరిశంకర్, డీజీఎం నాగప్రియ, మేనేజర్ ప్రియాంక, సూపర్‌వైజర్ నరేంద్ర పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

హైదర్‌నగర్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్ డివిజన్ వెంకటేశ్వరనగర్‌కు చెందిన పార్వతమ్మ అనారోగ్యంతో బాధపడుతోంది. చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకుంది. కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్ శుక్రవారం ఆమె కుటుంబ సభ్యులకు సీఎంఆర్‌ఎఫ్ నుంచి మంజూరైన చెక్కును అందజేశారు. కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షురాలు విద్య కల్పనగౌడ్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.


శభాష్ కానిస్టేబుల్

మియాపూర్‌లో వర్షాలకు దెబ్బతిన్న హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు సమీపంలో రోడ్డుపై గుంతలను కాంక్రీట్‌తో పూడ్చుతున్న ట్రాఫిక్ కానిస్టేబుల్

- మియాపూర్, ఆంధ్రజ్యోతి

ముంపు సమస్య పరిష్కారానికి చర్యలు

శేరిలింగంపల్లిలో రూ. 27.68 కోట్లతో నాలాల విస్తరణ పనులకు శంకుస్థాపన


శాంతినగర్ కాలనీలో నాలా విస్తరణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

మియాపూర్/హైదర్‌నగర్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో వరద ముంపు సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ తెలిపారు. శాంతినగర్ కాలనీలో పటేల్ చెరువు అలుగు నుంచి గంగారం చెరువు వరకు రూ. 18.92 కోట్ల వ్యయంతో, ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో పరికి చెరువు నుంచి ప్రేమ్ సరోవర్ వరకు రూ.8.76 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న నాలాల విస్తరణ పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో రూ. 79.58 కోట్ల అంచనా వ్యయంతో నాలాల విస్తరణ పనులు చేపడుతున్నామని తెలిపారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మంజుల రఘునాథ్‌రెడ్డి, ఉప్పలపాటి శ్రీకాంత్, దొడ్ల వెంకటేష్‌గౌడ్, జీహెచ్‌ఎంసీ అధికారులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియంత్రణకు సహకరించాలి


విద్యా సంస్థల యాజమాన్యాలతో సమావేశం నిర్వహిస్తున్న ట్రాఫిక్ జాయింట్ సీపీ గజరావు భూపాల్

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): ట్రాఫిక్ నియంత్రణకు పాఠశాలల యాజమాన్యాలు సహకరించాలని సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ గజరావు భూపాల్ సూచించారు. ట్రాఫిక్ సమస్యలపై విద్యా సంస్థల నిర్వాహకులతో సమన్వయ సమావేశాన్ని కమిషనరేట్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు స్కూల్ బస్సుల్లో వచ్చేందుకు పాఠశాలల యాజమాన్యాలు ప్రోత్సహించాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేట్ వాహనాల వినియోగాన్ని తగ్గిస్తే, స్కూల్ పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్య కొంతవరకు తగ్గుతుందన్నారు. స్కూల్ యాజమాన్యాలు కార్ పూలింగ్‌పై తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం ద్వారా వాహనాల రద్దీని తగ్గించవచ్చన్నారు. స్కూల్ బస్సులు నడిపే డ్రైవర్లకు మద్యం పరీక్షలు నిర్వహించాలని సూచించారు. సమావేశంలో మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ సాయి మనోహర్, ఏసీపీ చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్‌సీఎస్‌సీ సీఈఓ, శాంతా మరియా ఇంటర్నేషనల్ స్కూల్, ఫినిక్స్ గ్రీన్స్ ఇంటర్నేషనల్ స్కూల్, గ్లోబల్ ఎడ్జ్ స్కూల్, ఢిల్లీ పబ్లిక్ స్కూల్, చిరెక్ ఇంటర్నేషనల్ స్కూల్, మెరిడియన్ స్కూల్, ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్, శ్రీనిధి ఇంటర్నేషనల్ స్కూల్, బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్, పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ యజమానులు తదితరులు పాల్గొన్నారు

గణనాథుడికి పూజలు


మియాపూర్ న్యూ ప్రశాంత్‌నగర్ కాలనీలో వినాయక మండపంలో పూజలు నిర్వహించిన కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, కాలనీ అధ్యక్షుడు ఉదయ్‌కుమార్‌గౌడ్, అసోసియేషన్ సభ్యులు

- మియాపూర్, ఆంధ్రజ్యోతి


ఆల్విన్‌కాలనీ డివిజన్ దత్తాత్రేయ కాలనీలో గణనాథుడి పూజల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకుడు దొడ్ల రామకృష్ణగౌడ్, మహిళలు

- హైదర్‌నగర్, ఆంధ్రజ్యోతి


అన్నపూర్ణ ఎన్‌క్లేవ్‌లో మండపంలో పూజలు చేస్తున్న స్థానికులు

- చందానగర్, ఆంధ్రజ్యోతి


పద్మావతి ప్లాజా వద్ద ఏర్పాటు చేసిన గణనాథుడికి పూజలు చేసిన స్థానికులు

- హైదర్‌నగర్, ఆంధ్రజ్యోతి


హైదర్‌నగర్ ఏఎస్‌రాజు కాలనీలో వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమంలో కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్‌రావు తదితరులు


ఎస్‌ఆర్ ఎస్టేట్‌లో వినాయక మండపం వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన చిన్నారులు

- మియాపూర్, ఆంధ్రజ్యోతి


దుర్గం చెరువు వద్ద వినాయక నిమజ్జన కొలనును పరిశీలిస్తున్న శానిటేషన్ జాయింట్ కమిషనర్ సుధాంష్

చెరువుల వద్ద చెత్త లేకుండా చర్యలు తీసుకోండి

గచ్చిబౌలి, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): వినాయక విగ్రహాలు నిమజ్జనం జరుగుతున్న చెరువుల వద్ద చెత్తాచెదారం లేకుండా చర్యలు తీసుకోవాలని జీహెచ్‌ఎంసీ శానిటేషన్ జాయింట్ కమిషనర్ సుధాంష్ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం శేరిలింగంపల్లి సర్కిల్ ఏఎంహెచ్‌ఓ డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డితో కలిసి మల్కంచెరువు, గోపన్‌పల్లిచెరువు, నల్లగండ్ల పెద్దచెరువు, గోపీచెరువు, చాకలివానికుంట, దుర్గంచెరువును పరిశీలించారు. తడి, పొడి చెత్త, పూలు, ఆకులను వేరుచేసి డంపింగ్‌యార్డుకు తరలించాలన్నారు. సెలవులో ఉన్న సిబ్బంది వెంటనే విధుల్లో చేరాలన్నారు. కార్యక్రమంలో పారిశుధ్య నిర్వహణ సూపర్‌వైజర్లు, ఎస్‌ఎఫ్‌ఏలు పాల్గొన్నారు.

సుదర్శన్‌నగర్‌లో మురుగు సమస్యను పరిష్కరిస్తాం

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

గచ్చిబౌలి, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): పరుగుపెడుతున్న మురుగు.. పట్టించుకోని అధికారులు అనే శీర్షికతో ఆంధ్రజ్యోతిలో ఈనెల 24 ప్రచురితమైన కథనానికి జీహెచ్‌ఎంసీ ఇంజనీర్లు, హైడ్రా అధికారులు స్పందించారు. శుక్రవారం సుదర్శన్‌గర్‌లో పారుతున్న మురుగునీటిని పరిశీలించారు. సమస్యను త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో డీఈ ఆనంద్, ఏఈ భాస్కర్, హైడ్రా సూపర్‌వైజర్ దయానంద్ తదితరులు పాల్గొన్నారు.


గిడుగు రామ్మూర్తికి నివాళులర్పిస్తున్న హెచ్‌సీయూ అధ్యాపకులు

హెచ్‌సీయూలో తెలుగు భాషా దినోత్సవం

రాయదుర్గం, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ సెంట్రల్‌యూనివర్సిటీలో శుక్రవారం తెలుగుభాషా దినోత్సవాన్ని తెలుగుశాఖ అధ్యక్షుడు ఆచార్య పిల్లలమర్రి రాములు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గిడుగు రామ్మూర్తి పంతులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆచార్య గోనానాయక్, త్రివేణి, భూక్యా తిరుపతి, డాక్టర్ భుజంగరెడ్డి, డాక్టర్ విజయ్‌కుమార్, డాక్టర్ విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

650 వినాయక విగ్రహాలు నిమజ్జనం

చందానగర్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): చందానగర్ డివిజన్‌లో పలు కాలనీల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను శుక్రవారం నిమజ్జనం చేశారు. పీజేఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన కొలనులో సుమారు 300 విగ్రహాలను, గంగారం పెద్ద చెరువు కోనేరులో 350 విగ్రహాలను నిమజ్జనం చేసినట్లు అధికారులు తెలిపారు.


చిత్తారమ్మ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన బేబీపాండ్‌ను పరిశీలిస్తున్న కార్పొరేటర్ రోజాదేవి, అధికారులు

- హైదర్‌నగర్, ఆంధ్రజ్యోతి


హెచ్‌ఎంటీ స్థలంలోని తాత్కాలిక కొలను వద్ద సిద్ధంగా ఉంచిన క్రేన్

తాత్కాలిక కొలను వద్ద నిమజ్జన ఏర్పాట్లు పూర్తి

కుత్బుల్లాపూర్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయం సమీపంలోని హెచ్‌ఎంటీ ఖాళీ స్థలంలో ఏర్పాటు చేసిన తాత్కాలిక కొలను వద్ద వినాయక నిమజ్జన ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. 35 ఫీట్ల వెడల్పు, 70 ఫీట్ల పొడవులో గుంతను తవ్వి, ప్లాస్టిక్ కవర్ వేసి కొలను ఏర్పాటు చేసిన అధికారులు దానిని నీటితో నింపారు. విగ్రహాల నిమజ్జనం కోసం భారీ క్రేన్‌ను సిద్ధం చేశారు. రాత్రి సమయంలో భక్తులకు ఇబ్బందులు కలుగకుండా కొలను చుట్టూ ఫెన్సింగ్ వేసి వీధి దీపాలు ఏర్పాటు చేశారు. హెల్త్ క్యాంపు, తాగునీరు, మైక్ సెట్లతో పాటు పర్యవేక్షణాధికారుల కోసం టెంట్లను ఏర్పాటు చేశారు. ఈ ఏర్పాట్లకు మొత్తం రూ.8 లక్షలు ఖర్చు అయినట్లు సమాచారం.


తుమ్మార్ చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లపై చర్చిస్తున్న అధికారులు

ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోండి: ఏసీపీ

పేట్‌బషీరాబాద్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి) : కొంపల్లి మున్సిపల్ పరిధి దూలపల్లిలోని తుమ్మార్ చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను పేట్‌బషీరాబాద్ ఏసీపీ బాలగంగిరెడ్డి, కమిషనర్ ఎన్.కృష్ణారెడ్డి, సీఐ విజయవర్ధన్, ఏఈ శ్రీనివాస్, స్థానిక నాయకులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ, కట్ట వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ డప్పు కిరణ్, బీజేపీ కొంపల్లి అధ్యక్షులు సతీష్ సాగర్, జిల్లా ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.


బౌరంపేటలో నిమజ్జనాలను పరిశీలిస్తున్న కమిషనర్ వెంకటేశ్వరనాయక్

నిమజ్జనాలను పరిశీలించిన కమిషనర్

దుండిగల్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి) : బౌరంపేటలోని పెద్ద చెరువు వద్ద కొనసాగుతున్న నిమజ్జనాలను దుండిగల్ కమిషనర్ వెంకటేశ్వరనాయక్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. అదే విధంగా మల్లంపేటలోని కత్వ చెరువు, డీపోచంపల్లిలోని కుడికుంట చెరువు, దుండిగల్‌లోని పెద్ద చెరువు, గాగిల్లాపూర్‌లోని కోతినార్‌చెరువు, శంభీపూర్‌లోని సాకిన్ చెరువుల వద్ద కొనసాగుతున్న నిమజ్జనాలను ఆయన పర్యవేక్షించారు.

గణపయ్యా.. దీవించయ్యా!

వాడవాడలా నవరాత్రి ఉత్సవాలు

కుత్బుల్లాపూర్ జోన్‌బృందం, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): గణపతి నవరాత్రి ఉత్సవాలను కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో వైభవంగా జరుపుకుంటున్నారు. కాలనీలు, బస్తీల్లోని ఆలయాలు, చౌరస్తాలు, అపార్టుమెంట్లలో ఏర్పాటు చేసిన మండపాల్లో 3వ రోజైన శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులతో పాటు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు మండపాలను సందర్శించి వినాయకుడిని దర్శించుకున్నారు. కొన్ని మండపాల వద్ద కాలనీ సంక్షేమ సంఘాలు, యువజన సంఘాల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు.


కొంపల్లి గజానన హోమ్స్‌లోని మండపంలో పూజలు చేస్తున్న కమిటీ చైర్మన్ నాగిరెడ్డి, సెక్రటరీ మహేష్‌గౌడ్, ఉపాధ్యక్షుడు వెంకట్‌రావు తదితరులు


కుత్బుల్లాపూర్‌లోని జైభీమ్ యూత్ మండపంలో ... సొసైటీ సభ్యుడు చందర్ తదితరులు


నిజాంపేట న్యూశ్రీనివాస కాలనీలో పూజల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకుడు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి, కాలనీ అధ్యక్షుడు మన్నె మహేష్ యాదవ్ తదితరులు


కుత్బుల్లాపూర్‌లోని మూడుగుళ్లలో... కేపీ విశాల్‌ను శాలువతో సత్కరిస్తున్న యూత్ అధ్యక్షుడు నక్క ప్రకాష్ తదితరులు


ఎంఎన్‌రెడ్డి నగర్‌లోని మండపంలో అన్నదానంలో పాల్గొన్న అసోసియేషన్ అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు సంపత్, మాధవ్‌రెడ్డి, సుధాకర్‌గౌడ్, నరేందర్‌రెడ్డి తదితరులు


బాచుపల్లి హరిత వనం కాలనీలోని మండపాన్ని సందర్శించిన ఆర్‌ఎస్‌ఎస్ ప్రచారక్ ఆలే శ్యామ్‌కుమార్‌ను సత్కరించి జ్ఞాపికను అందజేస్తున్న మాజీ కౌన్సిలర్ విజయలక్ష్మి సుబ్బారావు తదితరులు

విద్యుత్ తీగలపై పడి ప్లంబర్‌కు తీవ్రగాయాలు

- ప్రాణాపాయస్థితిలో చికిత్సపొందుతున్న బాధితుడు

గాజులరామారం, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి) : నిర్మాణం లో ఉన్న భవనం పైనుంచి ప్రమాదవశాత్తు కాలు జారి విద్యుత్ తీగలపై పడిన ఓ ప్లంబర్ ప్రాణాపాయస్థితిలో ఆసుపత్రిలో చికిత్సపొందుతున్నాడు. సూరారం పోలీసుల కథనం ప్రకారం.. బహదూర్‌పల్లిలో నివాసముండే ప్లంబర్ సల్మాన్ బీన్ సాహెబ్ (27)కు భార్య , రెండు నెలల పాప ఉన్నారు. శుక్రవారం సూరారం కాలనీ ఎంటీ గ్రామర్ స్కూల్‌కు ఎదురుగా నిర్మిస్తున్న జీ+3 భవనంలో ప్లబింగ్ పని చేస్తుండగా, కాలు జారి పక్కనే ఉన్న విద్యుత్ తీగలపై పడ్డాడు. విద్యుదాఘాతానికి గురైన అతను కొంతసేపటి తర్వాత తీగలపై నుంచి కిందపడ్డాడు. తీవ్ర గాయాలైన సల్మాన్‌బీన్ సాహెబ్‌ను సమీపంలో ఉన్న మల్లారెడ్డి ఆ స్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ప్రస్తుతం బాధితుడి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా, విద్యుత్ తీగలను ఆనుకొని భవనం నిర్మిస్తుంటే టౌన్‌ప్లానింగ్ అధికారులు అడ్డుకోకపోవడంతోనే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు.


విద్యుత్ తీగలపై పడి ఉన్న ప్లంబర్ సాహెబ్

వాటర్ ప్లాంట్‌ను తెరిపించాలి: బీజేపీ

గాజులరామారం, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి) : దివ్యాంగుడైన యువకుడు జీవనోపాధి కోసం నిర్వహిస్తున్న వాటర్ ప్లాంట్‌ను అధికారులు, కొందరు రాజకీయ నాయకులు కక్ష కట్టి మూసి వేయించారని బీజేపీ నాయకులు కుత్బుల్లాపూర్ తహసీల్దార్ సుజాతకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. బీజేపీ జగద్గిరిగుట్ట డివిజన్ అధ్యక్షుడు పున్నారెడ్డి కుమారుడు ఉదయ్ అంగవైకల్యం వల్ల వాటర్ ప్లాంట్‌ను నడుపుకుంటుండగా, ఎమ్మెల్యే కక్ష సాధింపుతో దానిని అధికారులతో సీజ్ చేయించారని ఆరోపించారు. ఆ వాటర్ ప్లాంట్‌ను వెంటనే తెరిపించాలని, లేదంటే రాబోయే మంగళవారం తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆకుల సతీష్, పులి బలరామ్, భీమ్‌రాజ్, పున్నారెడ్డి, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

'5వ తేదీలోగా జర్నలిస్టులు సభ్యత్వం తీసుకోవాలి'

షాపూర్‌నగర్, ఆగస్టు 29(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టామని, అర్హులైన జర్నలిస్టులు సెప్టెంబర్ 5వ తేదీలోగా సభ్యత్వం తీసుకోవాలని టీయూడబ్ల్యూజే మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు బాలరాజు, కార్యదర్శి వెంకటరామిరెడ్డి అన్నా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నాటి ఉమ్మడి ఆం ధ్రప్రదేశ్ నుంచి నేటి తెలంగాణ రాష్ట్రంలో పాత్రికేయుల సంక్షేమం కోసం పని చేస్తున్న ఏకైక సంఘం టీయూడబ్ల్యూజే అని అన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో పని చేస్తున్న ప్రతి ఒక్కరూ సభ్యులుగా చేరేందుకు అర్హులని అన్నారు. సభ్యత్వం ఉన్న వారితో పాటు లేనివారు కూడా రూ. 300 రుసుము చెల్లించి సభ్యత్వాలను నమోదు చేయించుకోవాలని బాలరాజు, వెంకటరామిరెడ్డి సూచించారు.


ఫుట్‌బాల్ గ్రౌండ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్ తదితరులు

ఎంఎల్‌ఆర్‌ఐటీలో అంతర్జాతీయ క్రీడా దినోత్సవం

దుండిగల్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి) : దుండిగల్‌లోని ఎంఎల్‌ఆర్‌ఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ క్రీడా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాలలో కొత్తగా నిర్మించిన ఫుట్‌బాల్ గ్రౌండ్, అథ్లెటిక్ ట్రాక్, బాస్కెట్ బాల్, వాలీబాల్ కోర్టులను నిర్వాహకులు ప్రారంభించారు. కార్యక్రమంలో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, కళాశాల చైర్మన్ మర్రి లక్ష్మణ్‌రెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, తెలంగాణ బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు జీపీ పాల్గుణ, ఎస్.మల్లారెడ్డి, భాస్కర్, రవీందర్, ప్రిన్సిపల్ కె.శ్రీనివాసరావు, ఏఐఎంఎస్ ప్రిన్సిపల్ చంద్రశేఖర్‌రెడ్డి, అరుంధతి ఆస్పత్రి డీన్ ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.

ధ్యాన్‌చంద్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

షాపూర్‌నగర్, ఆగస్టు 29(ఆంధ్రజ్యోతి): హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని సూరారంలోని బచ్పన్ పాఠశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ధ్యాన్‌చంద్ చిత్రపటానికి టీవీఆర్ స్కూల్స్ గ్రూప్ చైర్మన్ కోటిరెడ్డి, డైరెక్టర్ వేణుమాధవ్, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రిన్సిపల్ సరితారెడ్డి, పీఈటీ ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.